నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం జనవరి 08, 2024 w.navatelangana.com

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

- బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాల యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్య క్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా నేడోక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల కంప్యూటీకరణ విధుల్లో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యూఎం సీ కార్యాలయానికి రాకూడదని ఆయన కోరారు.



ఇంతేజర్ గంజ్ సీఐగా పవన్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇంతేజర్ గంజ్ ఎస్ హెచ్ ఓ గా లాడే పవన్ కుమార్ ను నియమిస్తూ శనివారం వరంగల్ సిపి అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. 2012 ఎస్సై బ్యాచ్ కి చెందిన పవన్ కుమార్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరిపెడ, కొడకండ్ల, పెద్ద వంగర, మట్టేవాడ పోలీస్ స్టేషన్ లలో పనిచేశారు. గత సంవత్సరం సీఐగా పదోన్నతి పొందిన పవన్ అప్పటినుండి వరంగల్ టాస్క్ ఫోర్సులో విధులు నిర్వహిస్తున్నాడు. ఇంతేజార్ గంజ్ సీఐగా విధులు నిర్వహిస్తున్న ముస్కె శ్రీనివాస్ నెల రోజుల క్రితం హైదరాబాదుకు బదిలీ కావడంతో అప్పటినుండి సీఐ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో సిపి అంబర్ కిషోర్ ఝా పవన్ కుమార్ కు పోస్టింగ్ ఇచ్చారు. కాగా సీఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్ సిపి అంబర్ కిషోర్ ఝా, సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ భారీ, వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి కతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా సిఐ పవన్ కుమార్ కు ఇంతేజార్ గంజ్ ఎస్సైలు కొమురెల్లి, ప్రసన్నకుమార్, ఇతర పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

'ప్రజాపాలన'లో జనం జోష్..

- భారీగా దరఖాస్తులు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'ప్రజాపాలన' కార్యక్రమంలో ప్రజలు అత్యంత ఆసక్తితో పాల్గొన్నారు. డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో, మున్సిపల్ వార్డులలో సభలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలలో ఇప్పటికే ఒకటి అమలవుతుండగా, మిగతా 5 గ్యారెంటీల కోసం అర్హులను ఎంపిక చేయడంలో భాగంగా 'అభయహస్తం' పథకంలో భాగంగా ప్రజాపాలన కార్యక్రమాలను నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షల దరఖాస్తులు అధికారులకు రావడం గమనార్హం. పంచాయతీలలో, మున్సిపల్ వార్డులలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. 5 గ్యారెంటీలతోపాటు పెద్ద సంఖ్యలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందన్న ఆశాభావంలో ప్రజలున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 5 గ్యారెంటీల అమలులో భాగంగా 'ప్రజా పాలన' అభయహస్తం దరఖాస్తుల ప్రక్రియ శనివారంతో ముగిసింది. జిల్లాలో గత డిసెంబర్ 28వ తేదీన ప్రారంభమై ఈనెల 6వ తేదీతో ఈ ప్రక్రియ ముగిసింది. ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయగానే మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మిగతా 5 గ్యారెంటీల అమలుకుగాను అర్హులను ఎంపిక చేయడానికి 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యారెంటీల అమలుకు కృషి చేయడంతో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ఉన్నారు. ప్రతి జిల్లాలో 5 గ్యారెంటీల అమలుకు సంబంధించి లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. అదేవిధంగా రేషన్‌కార్డుల కోసం పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావడం గమనార్హం. ఈ కార్యక్రమం నేపథ్యంలో ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవడానికి ఆధార్ కేంద్రాలకు ప్రజలు తరలడంతో వారికి భలే గిరాకయ్యింది. అదేవిధంగా జిరాక్స్ సెంటర్లు సైతం వివిధ ధృవీకరణ పత్రాల జిరాక్స్ ప్రతులను సమర్పించాల్సి రావడంతో జిరాక్స్ సెంటర్లకు సైతం మంచి డిమాండ్ లభించింది.

హన్మకొండ : హన్మకొండ జిల్లాలో 'ప్రజాపాలన'కు సంబంధించి 2 లక్షల 50 వేల 367 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో 208 గ్రామసభలను నిర్వహించారు. 56 మున్సిపల్ వార్డులలోనూ గ్రామసభలు జరిగాయి. గ్రామాలలో, వార్డులలో మొత్తం 264 సభలు నిర్వహించారు. 2 లక్షల 49 వేల 955 కుటుంబాలు దరఖాస్తులను అధికారులకు సమర్పించారు.

వరంగల్ : వరంగల్ జిల్లాలో 323 గ్రామపంచాయతీలలో, 68 మున్సిపల్ వార్డులలో 'ప్రజాపాలన' సభలు జరిగాయి. మొత్తంగా 391 సభలను నిర్వహించారు. ఇందులో 2 లక్షల 65 వేల 323 కుటుంబాలు దరఖాస్తులను సమర్పించాయి. 2 లక్షల 88 వేల 176 దరఖాస్తులు పెట్టుకున్నారు. వరంగల్ జిల్లాలో 41 వేల 493 దరఖాస్తులు రేషన్‌కార్డుల కోసం ఇచ్చారు.



మహబూబాబాద్ : జిల్లాలో 461 గ్రామపంచాయతీలు, 82 వార్డులలో 543 గ్రామసభలను నిర్వహించారు. 2 లక్షల 41 వేల 644 కుటుంబల నుండి 2 లక్షల 44 వేల 506 దరఖాస్తులు సమర్పించారు. ఐదు గ్యారెంటీలను మినహాయించి 65 వేల 114 దరఖాస్తులను ఇతర అవసరాల నిమిత్తం ఇచ్చారు.

కాగా 'ప్రజాపాలన'లో ప్రజలు ఆశాభావంతో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలతోపాటు ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనడంతో సభలు విజయవంతంగా ముగిశాయి. ప్రజలు 5 గ్యారెంటీలతోపాటు రేషన్‌కార్డుల కోసం పెద్ద ఎత్తున అధికారులకు దరఖాస్తులను సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్న ఆలోచనతో ప్రజలు పాల్గొని దరఖాస్తులను అధికారులకు సమర్పించారు.



ఆలయ అభివృద్ధికి దాతల విరాళాలు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని గోపనపల్లిలో శ్రీ దూడల మల్లికార్జునస్వామి ఆలయ పునర్నిర్మాణస్రలో భాగంగా ఆలయ అభివృద్ధి కోసం దాతలు విరాళాలు ఇవ్వడానికి ఆనందంగా ముందుకు వస్తున్నారని ఛైర్మెన్ బెల్లం బాలరాజు అన్నారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆదివారం గోపనపల్లి మాజీ ఎంపిటిసి లునావత్ బీబి-దాస్యనాయక్ రూ.25116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి సర్పంచ్ పంజా మహేష్, ఎంపీటీసీ సూర రమేష్, ఉపసర్పంచ్ అశోక్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నాంపల్లి సంపత్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన చింత పట్ల పాపారావు ఇటీవల మతి చెందగా పాపారావు కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించి నివాళులర్పించారు.అనంతరం తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఏవైఎస్ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడోత్సవాలు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని వడ్లకొండలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం 11వ వార్షికోత్సవ వర్ధన్నపేట జోనల్ స్థాయి గ్రామీణ క్రీడోత్సవాలను నూతన సంవత్సరం సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఈ నెల 13,14,15 తేదీలలో నిర్వహించనున్నట్లు ఆదివారం నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడల్లో గెలుపొందిన జట్టులకు మొదటి బహుమతి నగదు రూ.10016, ద్వితీయ బహుమతి రూ.7016, తృతీయ బహుమతి రూ. 5026, నాల్గవ బహుమతి రూ.3016 నగదు అందజేయనున్నట్టు తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.300 చెల్లించాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9398726308,9908364036,9505024232లో సంప్రదించాలని ఆ సంఘం నిర్వాహకులు సూచించారు.

21న ఓసిటీ రెసిడెంట్స్ ఎన్నికలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 21న ఓసిటి రెసిడెంట్స్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఓ సిటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ ప్రభాకర్ లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కమిటీ ఎన్నికకు సంబంధించి ఈనెల 17న నామినేషన్ల స్వీకరణ,18న నామినేషన్ల పరిశీలన,19న నామినేషన్ల ఉపసంహరణ, 21న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఎన్నికలు అనంతరం అదే రోజు కౌంటింగ్, ఫలితాలు ఉంటాయని వారు తెలిపారు. మూడు సంవత్సరాల పదవీ కాలానికి గాను 560 మంది సభ్యులు నూతన కమిటీని ఎన్నుకుంటారని వారు తెలిపారు.



నెక్కొండ ఉన్నత పాఠశాలలో సిల్వర్‌జూబ్లీ వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదినప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నేడు స్థిరపడిన కుటుంబ సభ్యులను పరిచయాలను చేసుకున్నారు. పాఠశాలలో చదివిన గురువులను, వారి మదుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఆడిపాడి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బానోత్ రవినాయక్, తులసీరామ్, మూసిని మాధవ్, రఫీ, సతీష్, రాజేందర్, కల్పన, మోహన్, సంగీత, చంద్రమౌళి, సదానందం, రజిత, మాధురి తదితరులు పాల్గొన్నారు.



లాండ్రీషాప్ అసోసియేషన్ అధ్యక్షులుగా వెంకన్న ఏకగ్రీవం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ లాండ్రిషాప్ అసోసియేషన్‌లో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. లాండ్రిషాప్ అసోసియేషన్ మండల అధ్యక్షులుగా మునుకుంట్ల వెంకన్న, గౌరవాధ్యక్షులుగా రామారపు వీరస్వామి, ఉపాధ్య క్షులుగా పెండ్ల కుమారస్వామి, కోశాధికారిగా పోట్లపెల్లి వీరస్వామి, కార్య దర్శిగా రామారపు భద్రయ్య, సహాయ కార్యదర్శిగా బండి రామస్వామిని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఆడిటర్స్‌గా రామారపు రాము, రామారపు విజేందర్, రామారపు విజయ్, రామారపు శ్రీమన్నారాయణ, సభ్యులుగా బండి నరేష్, రామారపు యాకయ్య, పెండ్ల సురేష్, రామారపు యాకమ్మ, పోట్లపెల్లి భరత్, రాయరాకుల సాంబయ్యలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అసో సియేషన్ బలోపేతానికి కృషి చేస్తామని నూతన కమిటీ చెప్పింది. అసో సియేషన్ నిర్ణయించిన ధరలకు వినియోగదారులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన ఉచిత కరెంటుతోపాటు లాండ్రిషాపులకు ఇస్త్రీ పెట్టెలు, సామాగ్రి అందించాలని అధ్యక్షులు మునుకుంట్ల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు.

అయోధ్య రాముడి అక్షింతల శోభ యాత్ర

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండలంలో పాత ముగ్దంపురం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ నను మాస కర్ణకర్, ములుక ఐలయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు రాముల వారి పూజిత అక్షింతల శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేసి సీత రాముల విగ్రహాలను పల్లకిలో గ్రామంలోని ప్రధాన విధులు గుండా శోభ యత్ర నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మంగళ హారతులతో, ఆట పాటలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చంద్రయ్య, నాంపల్లి రాజు, కొండపర్తి కష్ణ మోహన్, కొయ్యల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధిపై కక్ష సాధింపులు మానుకోవాలి

- ప్రాజెక్టులు వెనక్కి వెళ్లడంపై ఎమ్మెల్యే 'దొంతి'దే బాధ్యత
- రూ.300 కోట్ల నిధుల రద్దుపై నిరసనలు తప్పవు
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

కిందటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమాభివృద్ధిపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గానికి వివిధ అభివృద్ధి పనులు, పైలెట్ ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల పేరిట రూ.300 కోట్ల నిధులను తాను మంజూరు చేయించానని ఇందులో అనేక పనులు దాదాపు పూర్తి దశలో ఉన్నాయని, ఎన్నికల కారణంగా అర్థాంతరంగా ఆగిపోయాయని అన్నారు. అధికారం చేజిక్కించుకున్న కాంగ్రేస్ ప్రభుత్వం అభివృద్ధిపై ఆంక్షలు విధిస్తుందని ఆరోపించారు. గృహలక్ష్మీ పథకం కింద మంజూరైన 2,783 ఇండ్లను రద్దు చేయడం ఇందుకు నిదర్శమన్నారు. 1100 మందికి మంజూరైన దళిత బంధు, 289 మంది బీసీ బంధు, 100 మంది ముస్లీమ్ మైనార్టీల చెక్కులను నిలివేసి పేదల నోట్లో మట్టికొడుతుందని విమర్శించారు. జీఓ 346 ద్వారా విడుదలైన రూ.75 కోట్ల వ్యవసాయ యాంత్రీకరణ ప్రాజెక్టు సబ్సిడీ తీసుకొచ్చామని ఇప్పటికే రూ.16 కోట్లతో 6వేలమంది రైతులకు లబ్దిచేకురిందని ఇంకా వందలాది మంది రైతులకు అందాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అమలు చేసిన ఈ పైలెట్ ప్రాజెక్టును వెనక్కి పంపించే కుట్ర చేస్తున్నారన్నారు. ఎస్‌డీఎఫ్ కింద జీఓ 369, 384, 452 ద్వారా మహిళా కమ్యూనిటీ భవనాలు, కల్వర్టులు, చర్చిలు, మసీదుల మరమ్మత్తు వంటి 822 పనులకు రూ.44 కోట్ల నిధులను నిలిపివేయడం అభివృద్ధిని నిరోధించడమేన్నారు. ట్రైబల్ వెల్ఫర్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల నుడి రూ.113 కోట్ల నిధులను రద్దు చేయడం అభివృద్ధిని ఆపడమే అవుతుందన్నారు. ఇరిగేషన్ శాఖ నుంచి రూ.40 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ నుంచి జివో 396 ద్వారా రూ.39 కోట్లు. ఈజీఎస్ ద్వారా రూ.3 కోట్లు చెక్ డ్యామ్‌లు, సీసీ రోడ్లను మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు, ఉపాధి అవకాశాలు కల్పించడానికి మంజూరు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేయాలని భావించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి మంత్రుల దృష్టికి తీసుకెళ్లి వెనక్కి వెళ్లిన నిధులు, పైలెట్ ప్రాజెక్టులను తీసుకొచ్చి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. లేదంటే రానున్న రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నల్లా మనోహర్ రెడ్డి, రాయిడి రవీందర్ రెడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, నాయకులు గుంటి కిషన్, పొన్నం మొగిళి, భానోతు సారంగపాణి, బత్తిని శ్రీనివాస్, ఊడ్గుల ప్రవీణ్, బుర్రి తిరుపతి, నాగెల్లి వెంకటనారాయణ, నామాల సత్యనారాయణ, మోతె పద్మనాభరెడ్డి, గోనె యువరాజు, బండి రమేష్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి నవోదయ మోడల్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-నర్సంపేట

గీతాంజలి డీజీ నవోదయ మాక్ టెస్ట్‌లో విద్యార్థులు అధిక మార్కులు సాధించి ప్రతిభను చాటారు. ఆదివారం పట్టణంలోని గీతాంజలి డీజీ స్కూల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి నవోదయ మాక్ టెస్ట్ నిర్వహించారు. ఈ మాక్ టెస్ట్‌లో వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు హాజరైయ్యారు. అత్యధిక మార్కులు సాధించిన వారిలో ప్రథమ బహుమతి కింద రూ.3 వేలు జీ.శృతిగ్న, ద్వితీయ బహుమతి కే.కుశులు రూ.2 వేలు, తృతీయ బహుమతి వైష్ణవి, అశ్వనీకి రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతిని అందజేశారు. అధిక మార్కులు సాధించిన ఇరువై మంది విద్యార్థులకు మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డీజీ స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ అంకితభావం కలిగిన ఉపాధ్యాయులచే క్రమశిక్షణాయుతమైన విద్యను అందించడం వల్ల విద్యార్థులు చక్కటి ఫలితాలను సాధించగలుతారనడానికి నిదర్శమన్నారు.ఇదే పట్టుదల ఏకగ్రతతో విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, సౌజన్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంప్యూటరీకరణ'



నవతెలంగాణ-వరంగల్

ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియ చురుకుగా కొనసాగు తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జీడ బ్ల్యూఎంసీ కమీషనర్ సూచనల మేరకు ఐదు గ్యారంటీల దరఖాస్తులతో పాటు సాధారణ, రేషన్ కార్డుల కోసం స్వీకరించిన 2,86,820 దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. బల్ది యా పరిధి జీడబ్ల్యుఎంసీ ప్రధాన కార్యాలయం, చైతన్య డిగ్రీ కళాశాల, వాగ్దేవి కళాశాల, తాళ్ళ పద్మావతి కళాశాల కేంద్రాల్లో సుమారు 400 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్‌లు దరఖాస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఈ నెల 17 లోగా కంప్యూటరీకరణ పూర్తి చేయాలన్న లక్ష్యం మేరకు ఎంట్రీ ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నది, దరఖాస్తుల నమోదు పరిశీలనకు వార్డు స్థాయిలో వార్డు ఆఫీసర్లు, 2 వార్డులకు ఒక సూపర్ వైజర్ ఆఫీసర్లు, వారి పనితీరు పరిశీలనకు ప్రతి మూడు వార్డులకు ప్రత్యేక అధికారులను నియమించారు. దీంతో పాటు బల్దియా పరిధి హనుమకొండ సర్కి ల్‌కు నోడల్ అధికారిగా అదనపు కమిషనర్ రవీం దర్ యాదవ్, వరంగల్ సర్కిల్‌కు నోడల్ అధికారి గా అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ వ్యవహరిస్తు న్నారు. నమోదు ప్రక్రియను పరిశీలిస్తూ తగు సూచనలు చేస్తున్నారు. వారం లోగా దరఖాస్తుల సమగ్ర డేటా నమోదు అయ్యేలా పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నారు. కాగా, డేటా నమోదు కార్య క్రమంలో భాగంగా ఆదివారం చైతన్య డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అభయహస్తం దరఖా స్తుల కంప్యూటర్‌లో నమోదును విధానాన్ని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

క్రీడా స్ఫూర్తితో ఆటలు కొనసాగించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



క్రీడాకారులు నిరంతరం క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొనాలని విభేదాలకు ఘర్షణలకు దూరంగా ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆవరణలో జిల్లాస్థాయి కబడ్డీ సెలక్షన్స్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లా స్థాయిలో సెలక్షన్ అయిన వారు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని, ప్రతీ ఒక్కరు ఏలాంటి గొడవలు లేకుండా క్రీడా స్ఫూర్తితో ఈ ఆటలు కొనసాగించాలని సూచించారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని రాణించాలని వారికి సూచించారు.

పేదలకు అండగా లయన్స్ క్లబ్ : సర్పంచ్ వెంకన్న

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



పేదలకు అండగా లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ వెంకన్న అన్నారు. కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అంగర్ రిలీఫ్ 7వ రోజులో ప్రోగ్రాం దాత కొడకండ్ల సరోజినీ దేవి-ప్రభాకర్ వారి కుమారుడైన సంతోష్ జ్ఞాపకార్థంగా సబ్ స్టేషన్ తండ గ్రామపంచాయతీలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తండా సర్పంచ్ గుగులోతు వెంకన్న హాజరై మాట్లాడారు. లయన్స్ క్లబ్ సేవలు పేదవారికి బాగా ఉపయోగపడతాయని, సమాజంలో వృద్ధులు, పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రెసిడెంట్ లయన్ బెజ్జం ప్రేమ్ కుమార్, సెక్రటరీ లయన్ పరంకుశం శ్రీహరి, పాస్టు జెడ్‌సి లయన్ ఎర్నం శ్రీరాములు, లయన్ మడిపెద్ది వెంకటేష్, గ్రామపంచాయతీ పెద్దలు పాల్గొన్నారు.



ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

లేబర్ కార్డు కలిగిన కార్మికులకు లే బర్ శాఖ ద్వారా అందిస్తున్న ఉచిత వై ద్య సేవలను ప్రతి ఒక్క కార్మికుడు సద్వి నియోగం చేసుకోవాలని సర్పంచ్ కంద గట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆ దివారం లేబర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని సర్పంచ్ రవి ప్రారంభించి మాట్లాడారు.కార్మికులు ప్రతినిత్యం పనిచేస్తూ అనారోగ్యాల భారీన పడుతుండడంతో, ప్రైవేట్ ఆసుపత్రులలో పరీక్షల నిర్వహించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతుండడంతో లేబర్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఈసీజీ, లివర్ టెస్ట్, 50 రకాల రక్త, మూత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలలో వ్యాధులు నిర్ధారణ జరిగితే ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, సిబ్బంది కిషోర్, అనిల్, సాయికుమార్, కరిష్మా, భావన, మణిచందన, సందీప్ పాల్గొన్నారు.



బట్టల షాపు ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం కడిపికొండ గ్రామానికి చెందిన బస్కే ప్రశాంత్ ప్రణయ్ జశ్వంత్ సోదరులు నూతనంగా ఏర్పాటు చేసిన మార్వెల్ మెన్స్ ఫ్యాషన్ రెండో బ్రాంచ్ హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ ఎక్స్ రోడ్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన షాపును ఆదివారం ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరై ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో అనిల్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-దామెర



మొబైల్‌ను పోగొట్టుకున్న వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని దామర ఎస్ఐ కొంక అశోక్ తెలిపారు. డిసెంబర్ 19 తేదీన ఊరుగొండ గ్రామానికి చెందిన తక్కళ్ళ కేదారేశ్వర్ హనుమకొండకు వెళుతుండగా తన మొబైల్ ఫోను పోగొట్టుకున్నాడు డిసెంబర్ 21న సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సంబంధిత మొబైల్‌ను నూతన టెక్నాలజీ సాయంతో గుర్తించారు. ఆదివారం రోజున ఫిర్యాదుదారునికి తక్కల కేదారేశ్వరకు దామర ఎస్సై కొంక అశోక్ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నూతన టెక్నాలజీ సాయంతో తక్కువ సమయంలోనే మొబైల్ గుర్తించి అప్పగించామని తెలిపారు.

సరసమైన ధరలకు నాణ్యమైన వస్త్రాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మాంగళ్య షాపింగ్ మాల్స్‌లో నాణ్యమైన వస్త్రాలు సరసమైనా ధరలకు అందిస్తున్నామని చైర్మన్ కాసం నమశ్శివాయ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో నూతన బ్రాంచ్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో కలిపి 18వ స్టోర్ అని అన్నారు. బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ మాంగళ్య షాపింగ్ మాల్ తన డివిజన్‌లో ప్రారంభం కావడం ఆనందంగా ఉందని ప్రజలు ఇక ఎటు వెళ్లాల్సిన అవసరం లేకుండా హ్యాపీగా షాపింగ్ చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు కాసం మల్లికార్జున్, కాసం నమశ్శివాయ, కాసం కేదారి, కాసం శివ ప్రసాద్, పుల్లూరు అరుణ్, కాసంప్రణీత్,తోనుపూనూరికార్తీక్, అరుణ్, పుల్లూరు వరుణ్,విశాల్ పాల్గొన్నారు.



రాష్ట్ర ట్రస్మా బృందానికి అభినందన శుభాకాంక్షలు

నవతెలంగాణ-హన్మకొండ

నూతనంగా ఆదివారం ఎన్నికైన రాష్ట్ర ట్రస్మా బృదానికి ఐడియల్ పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ సర్వరాజుద్దీన్ అధ్వర్యంలో పలు పాఠశాలల నుండి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆదర్శ పాఠశాల సయ్యద్ సర్వరాజుద్దీన్, ఎయిమ్ టెక్నో స్కూల్ నుండి మహ్మద్ నసీరుద్దీన్, అలీ మదర్స్ ఛాయిస్ స్కూల్ మొహమ్మద్ ఇంతియాజ్, సయ్యద్ లియాఖత్ అలీ ఇనాయత్ అలీలు మేడ్చల్ హైదరాబాద్‌లో కలుసుకుని అభినందించారు. కొత్తగా ఎన్నికైన రాష్ట్ర టిఆర్‌ఎస్‌ఎంఏ బృదంలో అధ్యక్షులు మధుసూదన్, జనరల్‌సెక్రటరీ ఎన్. రమేష్‌రావు, కోశాధికారి పి. రాఘవేందర్ రెడ్డిలు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎంఎంఎస్, రాష్ట్ర టిఆర్‌ఎస్‌ఎంఏల బృందం మధ్య ఉత్తమ సహకారాన్ని ఆశిద్దాం అని తెలిపారు.

విజిలెన్స్ సెల్ అధికారిగా డిఐ కిరణ్ కుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ వి.బి కమలహా సన్ రెడ్డి ఐపిఎస్ హనుమకొండ ఔషధ నియంత్రణ అధికారిడిఐ జె. కిరణ్ కుమార్ విధి నిర్వహణలో నైతిక, చట్టపరమైన ప్రమాణాలను పాటిస్తూ నకిలీ మందుల నెట్వర్క్ ముఠాను ఛేదించి, అంతర్రాష్ట్రీయ ముఠాను పట్టించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన డిఐ కిరణ్ కుమార్ కు విజిలెన్స్ సెల్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వు లు జారీ చేశారు. విజిలెన్స్ సెల్ అధికారిగా నియమితులైన డిఐ కిరణ్ కుమార్‌కు మెడికల్ ఫార్మసీ అసోసియేషన్, ఆఫీస్ సిబ్బంది అధికారులు, వివిధ సంఘాల ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

బీజేపీ మతోన్మాద విధానాలను ఎండగట్టాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం చుక్కయ్య

నవతెలంగాణ-కాజీపేట

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద విధాలను ఎండగట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.చుక్కయ్య అన్నారు. కాజీపేట మండలం సీపీఎం పార్టీ స్టడీ సర్కిల్ లెక్కల జశ్వంత్ అధ్యక్షతన ఆదివారం వర్ధమాన రాజకీయాలు, మన కర్తవ్యాలను అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యాతిథిగా చుక్కయ్య హాజరై మాట్లాడుతూ నేడు అంతర్జాతీయంగా సామ్రాజ్యవాదదేశాలు అమెరికా తన ఒంటెద్దు పోకడలత స్వలాభం కోరకు రష్యా, ఉక్రయిన్, ఇజ్రాయిల్, పాలాస్తిన దేశాల మధ్య యుద్ధం సృష్టించి ఆయుధాలు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటుందన్నారు. యుద్ధ ప్రభావం ప్రపంచమంతా వ్యాపించి సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీనివలన పేద ప్రజలపై మరింత భారం పడుతుందని, భారత్, చైనా, మధ్య మాల్దీవుల విషయంలో జోక్యం చేసుకుంటూ అమెరికా చైనాకు భారత్‌ను శత్రువుగా మారుస్తుందని, ఈ విషయంలో దేశానికి చాలా నష్టం జరుగుతుందన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తూ మత రాజకీయాలతో మరోసారి అధికారంలోకి రావడానికి మతాన్ని వాడుకుంటుందన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమి ఆయా రాష్ట్రాల పార్టీల వారీగా బలాబలాలను అంచనా వేసి సీట్ల సర్దుబాటుతో ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని పిలుపు నిచ్చారు. పాలకుల ఆర్థిక విధానం వలన దేశంలో ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచంలో ఐదవ సానంలో ఉన్న, పేదరికంలో ముందుందన్నారు.



దేశ సంపదలో పది శాతం మంది వద్ద 90 శాతం సంపద కేంద్రీకృతమైందని, దీనితో ఆర్థిక అంతరాలు ఏర్పడి పేదరికం మరింత పెరిగిపోతుందన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని అందుకోసం సీపీఎం శ్రేణులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. రాబోయే కాలంలో కాజీపేట మండలంలో మహిళా చైతన్య కార్యక్రమాలు మరింత విజయవంతంగా నిర్వహించాలని స్టడీ సర్కిల్లో తమ శ్రేణులకు బోధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ సభ్యులు వసుకుల మల్లేశం, దండు దయాకర, బచ్చు భాగ్యలక్ష్మి, కలకోటి విమాల, లలిత, సుజాత, శిరీష, ఉమా, తులసి, రాజేశ్వరి, జంపాల మురళి, లక్ష్మి, మదన్‌చారి, సరూప, రాకేష్, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని... జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ

సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో హంటర్‌రోడ్‌లోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో 80 మంది మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల ఉపాధ్యక్షులు మహిళా ఉపాధ్యక్షులు ఎస్.జ్యోతి, ఎం. అన్నాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా సావిత్రిబాయి పూలే చి త్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారని దేశాభివృద్ధిలో మహిళల పాత్ర చాలా కీలకమన్నారు. ఆధునిక విద్య ద్వారా మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ మాట్లాడుతూ చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో మహిళల అక్షరాస్యతను పెంచాలని, సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని, కఠిన చట్టాలు చేయాలన్నారు. నేడు మహిళలు పనిచేయని రంగంలేదని, అన్నిరంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందన్నారు ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, మూడు విడుదల విడతల కరువు భత్యం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం.సదాశివరెడ్డి, పెండెం రాజు, వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సి.సుజన్ ప్రసాదరావు, జిల్లా కోశాధికారి డి.కిరణ్ కుమార్, ఎంఏ రవూఫ్, జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, సిహెచ్.రవీందర్ రాజు, మేకిరి దామోదర్, జిల్లా కార్యదర్శులు పి.చంద్రయ్య, సిహెచ్.లింగారావు, కే.మోజెస్, స్టాలిన్ బిగ్, సిఎస్ఆర్ మల్లిక్, టి.లింగమూర్తి, శ్రీనివాస్, కే.రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ కే.సదానందం, గుండు కర్ణాకర్, ఆడిట్ కమిటీ సభ్యులు ప్రసన్నా ఆనంద్, జి.భాస్కరరావు వివిధ మండలాల బాధ్యులు, మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-పరకాల

నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసంక్షేమం కొరకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం అనుమకొండలోని మాజీ ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కొరకు పోరాడుతానని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఏ ఒక్కరు కూడా బాధపడవద్దని, అధైర్య పడవద్దని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఎక్కువగా ప్రజలకు అనేక సమస్యలపై సమాధానం అధికారులు కానీ నాయకులు గానీ ఇవ్వలేకపోవడం బాధాకరమన్నారు. అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేశారని అన్నారు. అభివృద్ధి ప్రజల ఆకాంక్ష మేరకు అందుబాటులో ఉండి ప్రతిపక్షంగా పోరాడుతానని అన్నారు. నియోజకవర్గంలో గృహలక్ష్మి లబ్దిదారులకు ఇంద్రమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత కల్పించేలా ప్రభుత్వం ,అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ ఇందిరానగర్ లో నాగుర్ల నిలయంలో ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి ఆధ్వర్యంలో ఆదివారం ఆరెకుల విద్యావంతుల వేదిక ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర రైతు రుణ వి మోచన కమిషన్ చైర్మన్,ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ఆరెకుల విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాల నిర్వహిస్తున్నారని,ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ వ్యాప్తంగా ఆరె కుల విద్యావంతుల వేదికను నిర్మాణం చేయాలని అన్నారు.ఆరె కుల విద్యార్థినీ విద్యార్థులకు ఓబిసి సర్టిఫికెట్ లేనందున ఈ డబ్ల్యు ఎస్ సర్టిఫికేట్‌ను ఉన్నత చదువుల కోసం,ఉద్యోగాల కోసం ఉపయోగించుకోవాలని అన్నారు.మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి గ్రామంలో విస్తరించేందుకుగాను విద్యావంతులు ఎంతగానో కృషి చేయాలన్నారు. వారికి ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరెకుల విద్యావంతుల వేదిక రాష్ట్ర సలహాదారులు పేర్వాల లింగమూర్తి, ఆస్నాల శ్రీనివాస్, మేకిరి దామోదర్, మారిజోడు నరసింహారావు విద్యాభత్తుల వేదిక నాయకులు బాబురావు, అశోక్, శ్రీనివాస్, డాక్టర్ సంజీవ్,నాగరాజు, యుగంధర్, తిరుమల్, భాస్కర్,రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే గండ్ర పరామర్శ.

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చిందం రవి తండ్రి వైకుంఠం ప్రథమ వర్ధంతి ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు మారపల్లి రవీందర్, కట్టయ్య, రవి, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అగ్రంపహడ్ వన దేవతలను దర్శించుకున్న ఆర్‌జెసి సహాయ కమిషనర్

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని అగ్రం పహాడ్ శ్రీ సమ్మక్క సారక్క వన దేవతలను ఆర్ జె సి రామకృష్ణ రావు, వరంగల్ సహాయ కమిషనర్ సునీత ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాతర పనులు పరిశీలించారు, పనులు వేగవంతంగా చేయాలని ఈఓ శేషగిరి కి సూచించారు. వారి వెంట ఈఓ శేషగిరి, పూజారులు బోరిగం స్వామి తదితరులు ఉన్నారు.

ఉల్లేపల్లిలో అయోధ్య రాముడి అక్షింతలు

నవతెలంగాణ-మరిపెడ

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతలను మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ ఆధ్వర్యంలో రామభక్తులు ఆదివారం ఇంటింటికి వితరణ చేశారు. ముందుగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి గ్రామానికి వచ్చిన రాములోరి అక్షింతలు సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్, సునిత దంపతులు స్వీకరించారు. ఈ సందర్భంగా రామభక్తులకు మహిళలు మంగళహారతులతో భక్తులు ఘన స్వాగతం పలికారు.

మన లక్ష్యం వికసిత భారత్

నవతెలంగాణ-గంగారం

మండలంలోని బావురుగొండ, జంగాలపల్లి, కోమట్లగూడెం గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ఆదివారం డిజిటల్ టీవీ ద్వారా ప్రజలకు తెలియజేశారు. పేదల కోసం కనీసమౌలిక సదుపాయాల కల్పన, అణగారిన వర్గాలకు సామాజిక భద్రత, ఆయుష్మాన్ భరత్ ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం సాధికారతపై మహిళలకు భరోసా, రైతు భరోసా, ఆహార భద్రతకు భరోసా, చారిత్రకప్రదేశాల పునరుద్దరణ, అంకురభారతం, తెలంగాణలో 2500 కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారుల నిర్మాణం వివిధ కార్యక్రమల గూర్చి తెలియజేశారు. 2047 నాటికీ అభివృద్ధి చెందిన దేశాలలో మన భారత దేశం వికసిత భారతంగా ఉండాలని ప్రధాని మోడీ ఆకాంక్ష. ఈ కార్యక్రమం లో కోమట్లగూడెం పోస్టుమాన్ శిరీష్, బ్యాంక్ మేనేజర్, ఆశా వర్కర్లు, గ్రామ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు

ఘనంగా శ్రీరాముని శోభాయాత్ర

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో శ్రీరా ముని శోభాయాత్ర కార్యక్రమాన్ని మండల ప్రజలు ఘనంగా నిర్వ హించారు. అయోధ్యలో నిర్మిస్తు న్న శ్రీరాముని దేవాలయం శుభ కార్యానికి సంబంధించిన అక్షింతలు మండల కేంద్రంలోని శ్రీరాముని ఆలయానికి చేరుకున్న సందర్భంగా ఆదివారం మండలంలో శోభాయాత్రను నిర్వహించారు. ఈ శోభాయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ కార్య వి భాగ్ ప్రతినిధులు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.



కరాటే యువతలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుంది

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-పరకాల

కరాటే యువతలో ఆత్మస్థైర్యంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందిస్తుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని మయూరి గార్డెన్‌లో క్రియేటివ్ కరాటే నిర్వాహకులు మాడ సంపత్ ఆధ్వర్యంలో 32వ ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే పోటీలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని కరాటే పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కరాటే విద్యార్థులకు, యువతలో ఆత్మస్థైర్యంతోపాటు మనో ధైర్యాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.కరాటే విద్యార్థులకు పాఠశాలల్లో క్రీడా భాగంలో నిర్వహించేలా చూడాలన్నారు. యువతకు, విద్యార్థులకు మన వికాసాన్ని, మనోధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని అన్నారు. అనంతరం కరాటే టోర్నమెంట్ నిర్వాహకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కరాటే టోర్నమెంట్ నిర్వాహకులతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన వారు పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో చేరడం జరిగినది. గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ కావాటి రవి వార్డు సభ్యులు రమేష్ రాజయ్య సాంబయ్య గంగుల రవి సుంకర అజయ్ సాంబయ్య బుస రవి పిండి రాజయ్య తుత్తురు రవి రమేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దామెర మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పోలిపాక శ్రీనివాస్ గుడిపాటి శ్రీధర్ రెడి పుచ్చకాయల లింగారెడ్డి నల్ల సుధాకర్ బాబు అనిల్ పిండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ భావన డిజిటల్ ఓనర్ మధు మృతి

- కేయూ అధికారులే కారణమంటున్న కుటుంబ సభ్యులు
- బిల్లుల చెల్లింపులో ఆలస్యం వెనుకాలున్న ఆంతర్యమేంటి..?

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా





మధు మృతికి కారకులైన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలంటూ మృత దేహంతో కేయూ పరిపాలన విభాగం భవనం ముందు కుటుంబ సభ్యులు విద్యార్థి సంఘాలు ధర్నా చేపట్టారు. కాకతీయ యూనివర్సిటీ భావన డిజిటల్ ఓనర్ మధు మృతి యూనివర్సిటీతో పాటు కుటుంబం బంధువుల ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మధు మృతికి ఆ నలుగురు కేయూ అధికారులే కారణమంటున్న కుటుంబ సభ్యులు ఆరోపస్తున్నారు. మధు పెండింగ్ బిల్లులు కిష్టయ్య దగ్గరే ఉన్నట్టు మధుతో మాట్లాడిన కాల్ రికార్డింగ్స్ బయట పెడితేనే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయనే డిమాండ్స్ వినిపిస్తున్నాయి. బిల్లుల చెల్లింపు నిర్లక్ష్యం కారణంగానే మధు చనిపోయాడని మధు మృతికి కారకులైన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. న్యాక్ బిల్లుల చెల్లింపు ఆలస్య ముసుగులో ఎందరో నలిగి పోతున్నారని న్యాక్ పర్చేసర్ కమిటీ చైర్మన్ మంచాల సదానందం సమాధానం చెప్పాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం | జనవరి 08, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని బచ్చన్నపేట మండలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొన్నె గ్రామ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్ చెవిటి ఆనందం తదితరులు ఆదివారం డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతప్ రెడ్డి ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఆరు గ్యారంటీ పథకాల ద్వారా పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాలచంద్ గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు నల్లగొని బాలచంద్ గౌడ్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని అతిథి గృహంలో ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పేదవారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వార్డ్ మెంబర్ కోడూరు మహాత్మ చారి, ఒకటవ వార్డ్ మెంబర్ గోలి బుచ్చిరాజు, శ్రీనివాస్, రమేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భయం వీడితే... విజయం మీదే

- సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ

నవతెలంగాణ-జనగామ

విద్యార్థులు పరీక్షల భయం వీడితేనే విజయం సాధిస్తారని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ మహమ్మద్ సాదిక్ అలీ అన్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు పరీక్షల్లో భయం వీడటం ఎలా? అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్క విద్యార్థిలో అంతర్గత శక్తులు ఉంటాయని వాటికి మేధస్సును ఉపయోగించి సాధన చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునని తెలిపారు. జీవితంలో మార్కులకు ప్రాధాన్యత ఇవ్వకుండా విజ్ఞానానికి ఇవ్వాలన్నారు. రాబోయే ఇంటర్ పరీక్షల కోసం ప్రతీ ఒకరు వారి వైక్తిక విభేదాలను దృష్టిలో ఉంచుకొని కార్యాచరణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనిల్ బాబు, కోఆర్డినేటర్ అశోక్ అధ్యాపకులు మధు, సుమన్, సోమేశ్వరాచారి, రెహానా బేగం, పిడి రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

టీఆర్వీఎస్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎల్లయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి (టీఆర్వీఎస్) జనగామ జిల్లా ఉపాధ్యక్షునిగా మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన మంద ఎల్లయ్య నియామకం అయ్యారు. నియామక ఉత్తర్వులను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వడిగం అంజనేయులు ఆదివారం అందజేశారు. తన నియామకానికి సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ మున్నా, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్ నయీమ్, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు అంజనేయులుకు ఎల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల హక్కుల చట్టం-2016 అమలుకు, దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం కొరకు సాగే కృషి, పోరాటాల్లో ప్రధాన భూమిక పోషిస్తానని ఎల్లయ్య తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో చెన్నూరు కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు మృతి



నవతెలంగాణ-పాలకుర్తి

రోడ్డు ప్రమాదంలో చెన్నూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుస్కూరి వెంగళరావు మృతి చెందిన సంఘటన కొడకండ్ల మండలం రామన్నగూడెం శివారులో చోటుచేసుకుంది. ఆదివారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వెంగళరావు తన ద్విచక్ర వాహనంపై మొండ్రాయి నుండి చెన్నూరు వైపు వెళుతుండగా ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడడంతో తీవ్రంగా గాయపడిన వెంగళరావు అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వెంగళరావు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వెంగళరావు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పట్టుదలతో పని చేశారన్నారు. మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు. వెంగళరావు కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

కర్ణాటక డిప్యూటీ సీఎం కలిసిన వెంకన్న

నవతెలంగాణ-గూడూరు



కర్ణాటక రాష్ట్ర డిప్యూటీ సీఎం, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ డీకే శివకుమార్‌ను కర్ణాటకలో తన నివాసంలో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి టికెట్ ఆశిస్తున్న యట్టి వెంకన్న తన బయోడేటాలు అందజేశారు. మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. మహబూబాబాద్ పార్లమెంటులోని మొత్తం 14 లక్షల పైచిలుకు ఓటర్లు ఉన్నట్లు అందులో ఆదివాసీ ఓటర్లు 7 లక్షల 50 వేలు పై చిలుకుఉన్నట్లు ఇద్దరు మంత్రులు ముగ్గురు ఆదివాసి ఎమ్మెల్యేలు ముగ్గురు సన్నిహిత ఎమ్మెల్యేలు తమకు మద్దతిస్తున్నారని ఆదివాసి సంఘాలు ఎస్సీ, బీసీ మైనార్టీ సంఘాలు పూర్తి మద్దతు తెలియజేశారని డిప్యూటీ సీఎంకు తెలిపారు. గత సంవత్సరంలో కర్ణాటక బార్డర్ తాండూర్ డివిజన్ ఎలక్ట్రిసిటీ డిఈ సేవలు చేశానని తమరు పరిచయం ఉన్నట్లు పేర్కొన్నారు. మహబూబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యేట్టి వెంకన్న బయోడేటా పరిశీలన చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, అసెంబ్లీ ఎన్నికల చైర్మన్ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం బ్లాక్ బి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శిడం శివ, ములుగు కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాలం రమేష్, కాంగ్రెస్ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

మాకు సహకరించండి వృద్ధులకు సేవ చేస్తాం

- పేదవారిని ఆదుకుంటున్న అక్షయపాత్ర ట్రస్ట్

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని అక్షయపాత్ర ట్రస్ట్ సభ్యులు అందరి సహకారంతోనే పేద వారిని సంతోషంగా చూసుకుంటున్నామని ఆదివారం రోజున చిన్న నాగారం, కోమటిపల్లి, చెట్లముప్పారం, నెల్లికుదురు మండలంలోని మెచ్చరాజపల్లి గ్రామంలో మూడవరోజు అక్షయపాత్ర ట్రస్టు ద్వారా అనాథ వృద్ధులు, వికలాంగులు, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి 30 మందికి భోజన సదుపాయం కల్పించి ఇంటింటికి వెళ్లి భోజనం అందించడం జరిగిందని ట్రస్ట్ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షపాత్ర ట్రస్టు సంస్థ ద్వారా 15 రోజుల దాకా ఆహారం పండ్లు అందించడం జరుగుతుందని అలాగే పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అక్షయపాత్ర ట్రస్టుకు సహకరించేవారు 9505886964, 9542223525 ఫోన్ చేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నాల ప్రశాంత్, ఎండి షాబుద్దీన్, చెడుపాక రఘు, చిన్నాల కట్టయ్య, గంజి వీరేందర్ రెడ్డి ,గుజ్జునూరి లక్ష్మయ్య ఏఎన్ఎం కవిత, వల్లముల మురళి, నదునూరి ప్రశాంత్, దేవులపల్లి సునీల్, చంద్రకుమార్, వల్లముల రాజేందర్, నదునూరి ప్రవీణ్, మంగ అనిల్, సొల్లేటి ప్రశాంత్, గూడెల్లి ప్రశాంత్, వెంకయ్య వెంకటేశ్వర్లు, పింగిలి మహేందర్, మట్టపల్లి అనిల్, ఎండి రహీం పాషా, కొమ్మనబోయిన మహేష్, శీలల రమేష్, రాజు, రాము పాల్గొన్నారు.



క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలు

- క్రీడలను ప్రతీ ఒక్కరు ప్రోత్సహించాలి
- క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి
- నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలని, క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రతీ ఒక్కరూ క్రీడాకారులను ప్రోత్సహించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సూచించారు. మండలంలోని గూడూరులో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాల పోటీలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు చెరిపెల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్నారైలు హనుమాండ్ల రాజేందర్ రెడ్డి, రాజా రామ్మోహన్ రెడ్డి, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ కార్యదర్శి బొబ్బల రమణరెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతీ క్రీడాకారుడు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. గూడూరులో క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతూ జాతీయస్థాయిలో ప్రతిభను కనబరచడాన్ని అభినందించారు. క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజా పాలనకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోవడం నిరంతర ప్రక్రియని ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. 6 గ్యారంటీలను అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనని, ప్రతిపక్షాల విమర్శలను కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ నారాయణ అందజేసిన దుప్పట్లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద కొమురయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, గూడూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు బెల్లి దేవేందర్, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, ఫ్రెండ్స్ యూత్ బాధ్యులు మంద సతీష్, గుగ్గిళ్ళ సురేష్, ఎండి యాకూబ్ పాషా, ఇల్లందుల అశోక్, కాంగ్రెస్ నాయకులు నరసయ్య, మురళీధర్ రెడ్డి, బైకానీ ఐలేష్, పెనుగొండ రమేష్, గాదెపాక భాస్కర్, బానోతు రమేష్ నాయక్, లాకావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సేవకు మారుపేరు వాసవి క్లబ్ : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సేవకు మారుపేరు వాసవి క్లబ్ అని, సేవా కార్యక్రమాలు సమాజంలో శాశ్వతంగా నిలిచేలా ఉండాలని వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ యాద నాగేశ్వరరావు, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం రామా ఉపేందర్ గార్డెన్లో జరిగిన వాసవి క్లబ్ నూతన క్లబ్బుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షుడు వజినెపల్లి దీప అనిల్‌కుమార్ అధ్యక్షత వహించగా వారు మాట్లాడారు. ఆర్యవైశ్యుల సామూహిక శక్తికి, సేవకు వాసవి క్లబ్ దోహదపడుతుందన్నారు. సేవా కార్యక్రమాలను విస్తరించాలని కోరారు. ఆర్యవైశ్యులు అంటే కులం కాదని.. కుటుంబమని, ఆర్యవైశ్యులంతా వాసవి క్లబ్‌లను బలోపేతం చేసుకోవాలన్నారు. నూతన క్లబ్‌తో పాటు అన్నపూర్ణ, వాసవి క్లబ్ కపుల్స్ పేరిట రెండు నూతన క్లబ్‌లను ఏర్పాటు చేశారు. వాసవి క్లబ్ సేవలు విస్తరించాలని ఆలోచనతో ఎనిమిది క్లబ్లు ఏర్పాటుచేయడం ఎంతోఅభినందనీయం అన్నారు. 2024/2025 వాసవి క్లబ్ నూతన అధ్యక్షునిగా బిజ్జాల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చౌడవరపు రాము, కోశాధికారిగా వల్లపు మధు ప్రమాణ స్వీకారం చేశారు. వాసవి క్లబ్ కేసీజీఎఫ్ అన్నపూర్ణ అధ్యక్షులుగా మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శిగా రేణికుంట్ల విశ్వ ప్రకాష్, కోశాధికారిగా రేపూరి శ్రీనివాస్‌లు నియమితులయ్యారు. వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులుగా కొమురవెల్లి లింగమూర్తి-మాధవి దంపతులు, ప్రధాన కార్యదర్శులుగా చిదిరాల కృష్ణమూర్తి-విజయలక్ష్మి దంపతులు, కోశాధికారులుగా వెంకటేష్-భవ్య దంపతులు ఎన్నికయ్యారు. డివిజన్ పరిధిలోని పెద్దవంగర, దంతాలపల్లి మండలాలకు చెందిన వాసవి క్లబ్ నూతన కార్యవర్గాలు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గంప సాంబమూర్తి, వైస్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ దొడ్డ మోహన్ రావు, మహబూబాబాద్ డిస్టిక్ ఇన్చార్జి రీజియన్ చైర్మన్ శ్రీ ప్రొద్దుటూరి గౌరీ శంకర్, గార్లపాటి సంతోష్ కుమార్, డిస్టిక్ మల్టిపుల్ గవర్నర్ రవ్వ గీత, వడియాల నూతన్ కుమార్, పబ్బతి నాగభూషణం, గుమ్మడవెల్లి సత్యనారాయణ, వేమిశెట్టి కిషోర్ కుమార్, గోబరపు రామా ఉపేందర్, సామా రామ్మూర్తి, చిదురాల రవి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, వజనపల్లి దీప, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, పట్టణ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా



- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమారపు ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన తొర్రూరు జోనల్ స్థాయి విద్యా సదస్సు నందు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థుల శ్రేయస్సు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం టిపిటిఎఫ్ అని అన్నారు. టిపిటిఎఫ్ బాధ్యతలకు నిలబడి, హక్కులకై పోరాడుతుందని, వృత్తి నిబద్ధతోపాటు సామాజిక బాధ్యతలను తన బాధ్యతగా తీసుకొని ప్రజా సమస్యల పట్ల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ బడుల పరిరక్షణకు, ప్రభుత్వ విద్య పరిరక్షణకు టిపిటిఎఫ్ పోరాటం కొనసాగించడం అభినందనీయమన్నారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ బడుల పరిరక్షణకు తన వంతు సహకారం అందిస్తూ బడుల బలోపేతానికి కృషి చేస్తానని, తన దృష్టికి వచ్చిన అన్ని అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు.

ఈ సదస్సులో ముఖ్య వక్తలుగా జస్టిస్ చంద్ర కుమార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి రాజ్యాంగ విలువలు-భారత రాజకీయాలు అనే అంశంపై మాట్లాడుతూ ఎన్నికల కమీషన్, న్యాయ వ్యవస్థలు రాజకీయ ఒత్తిళ్లకు లోను కాకుండా తమ స్వయం ప్రతిపత్తితో పనిచేయాలని అలా చేస్తేనే రాజ్యాంగ విలువలను,ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించిన వారవుతారని లేనిపక్షంలో ప్రజలకు, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు నష్టం కల్గించినవారు అవుతారన్నారు. రూల్ ఆఫ్‌లాను ప్రస్తుత ప్రభుత్వాలు దెబ్బతీస్తున్నాయని, సమన్యాయం పాటించడంలేదని రాజకీయ కక్ష్యాలని తీర్చుకోవడమే ప్రధాన అజెండాగా పెట్టుకొని పని చేస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోవట్లేదన్నారు. రెండవ సెషన్ నందు భారత విద్యారంగం-సమాజ, అవసరాలు-పాలకుల విధానాలు అనే అంశంపై ఏ.నర్సింహా రెడ్డి ఏపిటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు మాట్లాడుతూ ఆధునిక కాలంలో విద్యకు ఎంత ప్రాధాన్యత పెరుగుతుందో అంతా ఖరీదైన సరుకుగా మారుతూ వస్తుందని,మార్కెట్ అవసరాలు విద్యను శాసిస్తున్నాయని,సమాజ అవసరాలను నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారన్నారు.

ఈ సదస్సులో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, తొర్రూర్ నోడల్ ఆఫీసర్ మహంకాళి బుచ్చయ్య, రాష్ట్ర కార్యదర్శి కవిత, జిల్లా అధ్యక్షులు శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి, పి. విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా బాధ్యులు మహబూబ్ అలీ, బొల్లం శ్రీనివాస్, బలాష్టి రమేష్, ఎస్.విష్ణువర్ధన్, ఏ.సువర్ణ అలాగే సదస్సు నిర్వహణ మండలాలైన తొర్రూరు, పెద్దవంగర, దంతాలపల్లి మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొలుపుల శ్రీనివాస్,ఏ.సైదులు, సిహెచ్.సతీష్, వి.వేణుగోపాల్, వై.క్రాంతికుమార్, టి.రవీందర్, ఎనమాల శ్రీనివాస్, బి. బాలాజీ, సంగ శ్రీనివాస్ వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడుతున్న...

'నవతెలంగాణ' దినపత్రిక





- డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాదరావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పత్రికా రంగంలో 'నవతెలంగాణ' బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదల కోసం నిరంతరం కృషి చేస్తుందని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు అన్నారు. ఆదివారం నవతెలంగాణ క్యాలెండర్‌ను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలు వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగే వరకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేస్తుందన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో ఈ పత్రిక ముందుంటుందని కొనియాడారు. కష్టజీవులకు బాసటగా నిలిచి కార్మిక, కర్షక ,శ్రామిక, రైతుల, పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. నవతెలంగాణ దినపత్రిక విలేకరి చీకటి వీరన్న గౌడ్ మాట్లాడుతూ క్యాలెండర్ చందాదారులకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు గొడుగు శ్రీనివాస్, నకిరేకంటి కొమురయ్య, అలువాల సోమయ్య, తొర్రూర్ జర్నలిస్టులు, మెరుగు రమేష్ గౌడ్, అండెం కృష్ణ, లకావత్ యాదగిరి నాయక్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పత్రికలు సత్యానికి దగ్గరగా ఉండాలి : ఎస్ఐ సంతోష్ కుమార్

చిన్నగూడూరు : పత్రికలు సత్యానికి దగ్గరగా సంచనాలకు దూరంగా ఉండాలని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రిపోర్టర్ గంధశిరి శ్రీపాల్ ఆధ్వర్యంలో నవతెలంగాణ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అనుదినం.. జనస్వరంగా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రభుత్వానికి చేరవేసే విషయంలో నవతెలంగాణ పత్రిక ముందుంటుందన్నారు. నవతెలంగాణ పత్రిక ప్రజల మన్ననలు పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తొర్రూరులో జరుగుతున్న జోనల్ స్థాయి విద్యాసదస్సుకు నెల్లికుదురు మండలం టిపిటిఎఫ్ సభ్యులు తరలి వెళ్తున్న సందర్భంగా విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం మాట్లాడుతూ కులాల ప్రాతిపదికన గురుకులాలు గతంలో ఏర్పాటు కావడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం మూతపడిన ప్రతీ పాఠశాలను తెరవాలని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు ఉదయ్ కిరణ్, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.



స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ భూమి పూజకు తరలిరావాలి

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర



కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో నేడు తొర్రూరు మండల పరిధిలోని గుర్తుర్ గ్రామంలో చేపట్టనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భూమిపూజ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలిరావాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని యువత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



సమ్మిగౌడ్ సేవలు చిరస్మణీయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని చైతన్య నగర్ కాలనీకి చెందిన జీలకర్ర అశోక్ ఆత్మహత్య చేసుకోగా వారి తండ్రి బాబు, చెల్లె అమలను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని దశదినకర్మకు, నెలసరి సామాన్లను సమ్మిగౌడ్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సమ్మయ్య గౌడ్ పేదల కుటుంబాల్లో పెద్ద కొడుకులా నన్ను చుసుకోవటం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని, ఏ పేద వాడికి ఆపద వచ్చిన నాకున్న దానిలో సహాయం చేయటానికి ముందుంటానని తెలిపారు.

పద్మశాలి సంఘం మండలాధ్యక్షులు సామల నర్సయ్య మాట్లాడుతూ కేసముద్రం మండలంలో ఎంతో మంది పేదలకు సేవ చేస్తున్న సమ్మిగౌడ్ సేవలు చిరస్మణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లందాస్ రవి, ఎంపీటీసీ కొమ్ము రాహుల్, కొమ్ము వెంకన్న, కొమ్ము వీరస్వామి, వల్లందాస్ శ్రీకాంత్, ఎల్లయ్య, కొమ్ము నిఖిల్, పందుల ఎల్లమ్మ, వల్లందాస్ ప్రమీల, భాగ్యమ్మ వడ్డూరి వెంకన్నతో పాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఆటలు కొనసాగించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



క్రీడాకారులు నిరంతరం క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొనాలని విభేదాలకు ఘర్షణలకు దూరంగా ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆవరణలో జిల్లాస్థాయి కబడ్డీ సెలక్షన్స్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లా స్థాయిలో సెలక్షన్ అయిన వారు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని, ప్రతీ ఒక్కరు ఏలాంటి గొడవలు లేకుండా క్రీడా స్ఫూర్తితో ఈ ఆటలు కొనసాగించాలని సూచించారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని రాణించాలని వారికి సూచించారు.

పేదలకు అండగా లయన్స్ క్లబ్ : సర్పంచ్ వెంకన్న

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



పేదలకు అండగా లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ వెంకన్న అన్నారు. కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అంగర్ రిలీఫ్ 7వ రోజులో ప్రోగ్రాం దాత కొడకండ్ల సరోజినీ దేవి-ప్రభాకర్ వారి కుమారుడైన సంతోష్ జ్ఞాపకార్థంగా సబ్ స్టేషన్ తండ గ్రామపంచాయతీలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తండా సర్పంచ్ గుగులోతు వెంకన్న హాజరై మాట్లాడారు. లయన్స్ క్లబ్ సేవలు పేదవారికి బాగా ఉపయోగపడతాయని, సమాజంలో వృద్ధులు, పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రెసిడెంట్ లయన్ బెజ్జం ప్రేమ్ కుమార్, సెక్రటరీ లయన్ పరంకుశం శ్రీహరి, పాస్టు జెడ్‌సి లయన్ ఎర్నం శ్రీరాములు, లయన్ మడిపెద్ది వెంకటేష్, గ్రామపంచాయతీ పెద్దలు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని పగిడిపల్లి గ్రామంలో 9 నుండి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు కంఠమహేశ్వర మైదా నంలో నిర్వహించనున్నట్లు పగిడిపల్లి ప్రీమియర్ లీగ్ (పీపీఎల్) క్రీడల నిర్వాహకులు ఉపేందర్, వెంకన్న, మల్లేష్, యాకన్న, నంద్యా నాయక్ ఆదివా రం కరపత్రాలు విడుదల చేశారు. ప్రథమ బహుమతి రూ.10,016 షీల్డ్, ద్వితీయ బహుమతి రూ.5,016 షీల్డ్, ఫైనల్ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.1016 షీల్డ్ అందజేస్తారని తెలిపా రు. క్రికెట్ ఎంట్రీ ఫీజు రూ.500 చెలించాలని, వివరాలకు గంధసిరి ఉపేందర్ 9705628207, దుండి మల్లేష్ 7842244589, గూగులోత్ సురేష్ 9949587326 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఎంపైర్‌లదే తుది నిర్ణయం అన్నారు.

ఈ నెల 10న వాహనాల వేలం

సీఐ భాస్కర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ నందు వివిధ నేరాల పై పట్టుబడిన వాహనాలను ఈనెల 10న ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ భాస్కరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు తొర్రూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నందు ఈ వేలం నిర్వహించబడుతుందని, కావున ఆసక్తి కలిగినవారు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ తొర్రూరు నందు జరుగు వేలంపాటలో పాల్గొనాలని సిఐ భాస్కరరావు కోరారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన చకినాల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బాధి త కుటుంబాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి పరామర్శించి ఆర్థిక సహాయం అంద జేశారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్ర మంలో పీసీసీ బెల్లంకొండ కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బోధ సమ్మ య్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పంతాకాని సారయ్య, మంచి నీళ్ల వెంకటయ్య, ఆత్కూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



జర్పులతండాను ప్రత్యేక జీపీగా గుర్తించాలి

- దిష్టి బొమ్మ దగ్ధం చేసిన గిరిజనులు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్‌రాజుపల్లి గ్రామ శివారు జరుపుల తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని ఆ తండకు చెందిన గిరిజనులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జరుపుల తండాలో మా గ్రామానికి చెందిన కొంత మంది పెద్దల వల్లే ప్రత్యేక గ్రామ పంచాయతీ కాకుండా పోయిందని ఆరోపిస్తూ వారిపై అగ్రహం వ్యక్తం చేశారు. వారి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. అనంతరం ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు కావాలని పోరాటం చేస్తున్న జరుపుల ఉపేందర్, జరుపుల వెంకన్న నాయక్ విలేకరులతో మాట్లాడుతూ జరుపుల తండా 1011 జనాభా, 615 ఓటర్లు ఉన్నారని వారు తెలిపారు.

2018లో కడియం శ్రీహరి, సత్యవతి రాథోడ్ సహకారంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నియోజకవర్గం నుండి నూతన 15 గ్రామ పంచాయతీలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేయాలని



అసెంబ్లీకి తీర్మానానికి పంపించగా ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. నవంబర్ 11న ప్రత్యేక గ్రామపంచాయతీలు అనుమతి వచ్చిందని గ్రామంలో సంబరాలు జరుపుకున్నామని వారు తెలిపారు. గెజిటెడ్ కోసం గవర్నర్ వద్దకి వెళ్లేటప్పుడు మా గ్రామన్ని లిస్టులో లేకుండా చేశారని వారి ఆరోపించారు. మేము సత్యవతి రాథోడ్ వర్గానికి అనుకూలంగా ఉన్నామని ఉద్దేశంతో మా తండాను ప్రత్యేక గ్రామపంచాయతీ కాకుండా స్థానిక రాజకీయ నాయకులు కుట్ర చేశారని వారు విమర్శించారు. ఇటీవల కాలంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ తోమేము వెంటవెళ్లి పరిశీలించగా గెజిటెడ్ కోసం వెళ్లిన లిస్టులో మా తండా పేరు లేదని స్పష్టమైనదన్నారు.

మేము ఇంకెంతకాలం దొరల పాలనలో నలిగిపోవాలని వారు ప్రశ్నించారు. మా పక్కన ఉన్న ఎల్లారిగూడెం 200పైగా జనాభా కలిగి ఉన్న గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించగా మా తండానే ప్రత్యేకంగా ఎందుకు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు కోసం ఎంత దూరమైనా వెళ్తామని దాని సాధన కోసం పోరాడుతామని వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జరుపుల కేవల్య, తెలంగాణ అమరవీరుల ఉద్యమకారుడు జరిపుల నరేష్, జరుపుల వెంకన్న, జరుపుల లోక్య, జరుపుల శ్రీనివాస్, జరుపుల వీరన్న, జరుపుల వెంకన్న, జరుపుల నెహ్రూ, జరుపుల శ్రీధర్, జరుపుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్‌కు వినతి
- ఉద్యమనాయకులు శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని తెలంగాణ ఉద్యమ నాయకులు శంతన్ రామరాజు అన్నారు.ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్‌కు ఉద్యమకారులు వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా అవకాశం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన నాలాంటి ఎందరో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు మిగిలింది చీదరింలువు, ఛీత్కారాలు అవమానాలే అని వాపోయారు. పదేళ్ల బీఆరెస్ పాలనలో ఉద్యమ ద్రోహులు పదవులు అనుభవిస్తుంటే మాలాంటి నిఖార్సైన ఉద్యమకారులు మాత్రం కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగామని విచారం వ్యక్తంచేశారు. పదేళ్ల నిరంకుశత్వానికి పాతరేసి మార్పు కోరుకున్న తెలంగాణ సమాజంలో ఉద్యమకారులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించడంలో కీలక భూమిక పోషించారన్నారు. సోనియాగాంధీ ఆశీస్సులతో, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఉద్యమకారులమంతా మరో ఉద్యమమే చేశామన్నారు. ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్యమకారులు స్వాగతిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా నిరాశా నిస్పృహలతో ఉన్న ఉద్యమకారులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు సముచిత స్థానం లభిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.



ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, సిరిపురం వీరన్న గుంజె హన్మంతు, నారాయణ్ సింగ్, గంగాధరి బాలరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి జెడ్పీటీసీ రాజీనామా...

- మాజీ ఎమ్మెల్యే రెడ్యా పై తీవ్ర విమర్శలు
- మూల సునీత మురళీధర్ రెడ్డి

నవతెలంగాణ-చిన్నగూడూరు



బీఆర్ఎస్ పార్టీకి చిన్నగూడూరు జెడ్పీటీసీ మూల సునీత మురళీ ధర్ రెడ్డి చేస్తున్నట్లు పార్లమెంటు సభ్యురాలు, పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవితకు పంపించారు. ఆదివారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలోని తన నివాసంలో గ్రామస్తుల సమక్షంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ తన రాజకీయ లబ్దికోసం ఎంతమందిని అణగదొక్కారని తీవ్రంగా మండిపడ్డారు. 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో మీ వెంట ఉండి కష్టపడ్డ ఏ ఒక్క లీడర్ అయినా బాగుపడ్డారా..? అని ప్రశ్నించా రు. కానీ అక్రమ వ్యాపారాలు చేసే వాళ్లు మాత్రం మీ పూర్తి సహకా రంతో బాగుపడ్డారన్నారు. ఉగ్గంపల్లి సర్పంచ్ అప్పుల పాలై ఎకరం భూమి అమ్ముకున్నప్పుడే మీరు నైతికంగా ఓడిపోయారన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను, లీడర్లను మరచిపోయారన్నారు. ఓటమి చెందిన తర్వాత కార్యకర్తలను కలిసే పని చేయలేదని, మీకు నేనున్నా నని మన ధైర్యం కల్పించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మం డల కేంద్రంలో నిర్మించిన 81 డబల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు పం పిణీ చేయకపోవడంతో ఎవరు న్యాయం చేస్తారన్నారు. మండల వ్యా ప్తంగా ఆయా గ్రామాల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వ హించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. వీరి వెంట స ర్పంచ్ సలీమా గంగన్న, ఎంపీటీసీ మమత శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షు లు ఐలయ్య, యువకులు, గ్రామస్తులు ఉన్నారు.



త్వరలో కుమ్మర్ల భారీ బహిరంగ సభ

నవతెలంగాణ - ములుగు

అతి త్వరలో కుమ్మర్ల భారీ బహిరంగ సభ హైదరాబాదులో జరుపుటకు తీర్మానం చేసినట్టు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఆషాడపు దేవేందర్, జిల్లా అధ్యక్షులు చెల్పూరి రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి కష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కందికొండ అశోక్, జిల్లా గౌరవ సలహాదారు కొమరపాలెం ధర్మారావు తెలిపారు. హైదరాబాదులో ఆదివారంకార్యవర్గ సమావేశం జరిగిందని, రాష్ట్ర నాయకత్వం హాజరై సభకు తీర్మాణం చేసినట్టు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన చల్పూరి రాజ్ కుమార్‌ను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది.



బాధితుడికి భారత జాగృతి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కుమార్ కి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్ళను కోల్పోయి ఎస్ఎస్ఆర్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న భారత జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పోరిక రవీందర్ వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సహా యాన్ని అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్ కి ప్రమాదం జరగడం బాధాకరమని అన్నారు. కుమార్ భార్య, ఇద్దరు చిన్నారులకు ఫోన్‌లో ధైర్యం చెప్పారు.దాతలు ముందుకు వచ్చి కుమార్ కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని కోరారు.



ఉత్తమ ఏఈఓ మహిళ ఉద్యోగులకు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు పురస్కరించుకుని అల్ ఇండియా ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ(రిజిస్ట్రేషన్ నెంబర్ 542) జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కె.వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మన్ చేతులమీదుగా కాళేశ్వరం జోనల్ మల్హర్ మండలంలో ఉత్తమ వ్యవసాయ విస్తరణ ఉత్తమ మహిళ ఉద్యోగులుగా ఎంపికైన కటికిరెడ్డి అనూష, రుద్రారం క్లస్టర్ ఏఈఓ, సుంకరి శిరీషా తాడిచెర్ల క్లస్టర్ ఏఈఓ, సోదారి అనూష,వళ్లెంకుంట, క్లస్టర్ ఏఈఓ తదితరులకు గోల్డ్ మెడల్స్, ప్రసంశ పత్రాలు, అవార్డులు, శాలువాతో ఘనంగా సన్మానాలు, పూలే జీవిత చరిత్ర గ్రంధం అందజేసిరనట్టు ఎంపిక కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్, జాతీయ మానవ హక్కుల మండలి మండల అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ తెలిపారు. మహనీయురాలు సావిత్రీబాయి పూలే 194 జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కల్యాణ మండపం జెండా చౌరస్తాలో ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేసినట్లు తెలిపారు.

'డ్రిప్' అందేనా.. ?



- ఐదేళ్లుగా అమలుకు నోచుకోని పథకం
- కొత్త ప్రభుత్వంపైనే రైతుల ఆశలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనైనా డ్రిప్ పథకం అమలు చేస్తారనే ఆశతో రైతులు ఎదురుచూస్తున్నారు.బిందు సేద్యం ద్వారా పంటలకు నీటి తడులను అందించేందుకు వీలుగా ప్రభుత్వం సబ్సిడీపై అందించే డ్రిప్ పరికరాల పథకం ఐదేళ్ల కాలం నుంచి నిలిచిపోయింది.గత ప్రభుత్వం ఈ పథకాన్ని పరిమితం చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.దీంతో పంటల సాగు రైతులకు భారంగా మారింది. మండలంలో రైతులు పంటలకు నీరు అందించేందుకు గాను డ్రిప్ సహాయానికి అలవాటు పడ్డారు.రెండు దశాబ్దాల కాలంగా రైతులకు అవగాహన కల్పించి డ్రిప్ విధానంలో పంట సాగును ప్రభుత్వాలు ప్రోత్సహిం చాయి. ఎస్సీ,ఎస్టీ రైతులకు వంద శాతం చిన్నసన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ ఇవ్వగా పెద్ద రైతులకు 12 ఏకరాలకే పరిమితం చేయడంతో పాటు 80 శాతం మేర సబ్సిడీ ఇస్తూ వచ్చింది.ఈ విధానానికి 5 సంవత్సరాల కాలంగా బ్రేక్ పడింది.మండలంలో అత్యధికంగా పెద్దతూండ్ల, మల్లారం,తాడిచెర్ల, గాధంపల్లి,అడ్వాలపల్లి, దుబ్బపేట, కిషన్ రావుపల్లి గ్రామాల్లో డ్రిప్ ద్వారా అత్యధికంగా మిర్చి పంటలు సాగు చేస్తుంటారు.

దరఖాస్తులు పెండింగ్ లో...

సబ్సిడీ కింద డ్రిప్ కోసం ప్రతియేటా రైతులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకుంటూ వస్తున్నారు.ఇప్పటి వరకు 43 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లుగా తెలుస్తోంది.2019 డ్రిప్ పరికరాల పంపిణీ నిలిపి వేశారు.అధికారులు మాత్రం 10 దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నట్లుగా చెబుతున్నారు.2017 సంవత్సరం నుంచి రైతుల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి.డ్రిప్ ఎప్పుడు వస్తోందోని ఎదురుచూస్తున్నారు.

ఆయిల్ పామ్ సాగుకె పరిమితం..

ప్రస్తుతం సబ్సిడీ కింద అందిస్తున్న డ్రిఫ్ పథకాన్ని కేవలం ఆయిల్ పామ్ పంటల సాగుకే ప్రభుత్వం పరిమితం చేసింది.ఈ ఏడాది మండలంలో 880 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగులోకి తేవాలని లక్ష్యం పెట్టుకున్నందున ఈ పంట సాగుకు ముందుకు వచ్చే రైతులకు మాత్రమే డ్రిప్ ను అందించాలని ఉద్యానవన శాఖ నిర్ణయించింది.ఈ పంట సాగు కోసం పరికరాలు అందించాలని కోరుతూ 57 మంది రైతులు సబ్సిడీ కోసం దరఖాస్తులు చేసుకున్నారు.ఇందులో ఇప్పటి వరకు 30 దరఖాస్తులకు మంజూరు లభించగా 20 ఎకరాలకు సంబంధించిన సబ్సిడీ అందిస్తున్నారు.కొద్దీ రోజుల్లో మరికొంత మంది రైతులకు అందించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

ప్రయివేటుగా కొనుగోళ్లు....

ప్రభుత్వం డ్రిప్ పరికరాలను సబ్సిడీపై నిలిపి వేయడంతో రైతులు విధిలేని పరిస్థితుల్లో ప్రయివేటుగా డ్రిప్ పరికరాలు కొనుగోలు చేస్తున్నారు.ఇందుకోసం ఎకరాకు డ్రిప్ కోసం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్
ములుగు - భూపాలపల్లి

సోమవారం | జనవరి 08, 2024 | www.navatelangana.com

జర్నలిస్ట్‌ల ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో పాత్రికేయుల ఆధ్వర్యంలో ఆదివారం గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్ కరెస్పాండెంట్ ఎం శశి 2024 సంవత్సర డైరీ ని ఆవిష్కరించి పాత్రికేయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎం శశి మాట్లాడుతూ... సమాజంలో పాత్రికేయ వత్తి ఎంతో గొప్పదని అన్నారు. సమాజంలో పీడించబడే వర్గానికి ప్రజలకు ఒక ఆయుధం పాత్రికేయవృత్తి అన్నారు. పీడిత ప్రజల పక్షాన వార్తలు రాసి వారి జీవితాల్లో వెలుగు నింపే ప్రయత్నం చేయడం పాత్రికేయులతోనే సాధ్యమవుతుందని అన్నారు. కరస్పాండెంట్ కుమారుడు కన్నయ్య మాట్లాడుతూ సమాజంలో ప్రజల పక్షాన పోరాడే ఏదైనా వర్గం ఉందంటే అది కేవలం పాత్రికేయులే అని అన్నారు. అలాగే సీనియర్ పాత్రికేయుడు మిన్ను భాయ్ మాట్లాడుతూ ఒక ప్రైవేట్ పాఠశాల గత రెండు సంవత్సరాలుగా మండలంలోని పాత్రికేయుల పై చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు డైరీలు అందజేయడం జరిగింది. గుడ్ మార్నింగ్ పాఠశాలలో జర్నలిస్టు పిల్లలకు రాబోయే విద్యా సంవత్సరానికి ఫీజు రాయితీ కేటాయిస్తానని కరస్పాండెంట్ శశి చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేవారు. అనంతరం గుడ్ మార్నింగ్ యజమాన్యానికి మిన్ను బాయ్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు మీర్జా ముబీన్, కేదారి ప్రవీణ్ కుమార్, సయ్యద్ జమీల్, సయ్యద్ షఫీ, అనిల్ కుమార్, తూటిచెర్ల దుర్గయ్య, కే ప్రవీణ్ కుమార్, సాంబయ్య రాజబాబు, అబ్దుల్ మజీద్, రాజు, శ్రీనివాస్, భాస్కర్, రాజిరెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో సందర్శకుల సందడి



వనదేవతలను దర్శించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ -తాడ్వాయి

వనదేవతల దర్శనానికి సందర్శకులు భారీగా తరలిరావడంతో మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం సందడిగా మారింది. ఆదివారం సెలవుదినం కావడం దూర ప్రాంతాల నుండి వేలాదిగా పిల్లా పాపలతో ప్రజలు తరలొచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘఢ్, మహారాష్ట్ర నుండి వేలాదిగా తరలివచ్చారు. మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తల్లుల గద్దెల వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దేవాదాయశాఖ అధికారులు, ఆలయ పూజారులు సకల సౌకర్యాలు కల్పించారు. కాగా మేడారంలో ముందస్తుగానే వనదేవతల దర్శనాలు పెరిగాయి. ఆదివారం పలువురు ప్రముఖులు ఎండోమెంట్ (ఆర్‌జెసి) రీజినల్ జాయింట్ కమిషనర్, యాదగిరిగుట్ట ఈవో ఎం రామకృష్ణారావు దర్శించుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సినీ నిర్మాత, నటుడు, కాంగ్రెస్ పార్టీ నేత బండ్ల గణేష్, కాంగ్రెస్ పార్టీ నేతలు, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు వనదేవతలను దర్శించుకున్నారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం ఆధ్వర్యంలో ఎండోమెంట్ అధికారులు ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో వారి ఘన స్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజు వనదేవతలకు పసుపు కుంకుమ చీరే సారే సమర్పించి మొక్కులు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు వారిని సన్మానించారు.



సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ పూజలు

మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆదివారం మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకున్నారు. పూజారులు ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. మేడారం పరిసరాలను, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్ మాట్లాడుతూ వనదేవతలను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రకతిని ఆరాధ్య దైవంగా పూజించే ఈ జాతరకు కోట్లాది భక్తులు రావడం విశేషమని అన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



బండ్ల గణేష్‌కు ఘన స్వాగతం

ములుగు : జిల్లా కేంద్రంలోని గట్టమ్మ తల్లి ఆలయం వద్ద జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్వర్యంలో ఆదివారం మేడారం వెళ్తున్న సినీ నిర్మాత, ఫైర్ బ్రాండ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండ్ల గణేష్ ని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం గట్టమ్మ తల్లి వద్ద ప్రతేక పూజలు నిర్వహించి, తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగించిన బిఆర్ఎస్ పార్టీని ఓడించి, అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ వచ్చిన నెలలోపు ప్రజా పాలనతో ఆరు గ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ప్రజల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని, నిజమైన అభివద్ధిని చూస్తారని కాంక్షించి గట్టమ్మ తల్లి దీవెనలు ప్రజలందరి మీద ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి.రియాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరియు కాసిందేవిపేట సర్పంచ్ ఎండి. అహ్మద్ పాషా, గందే శ్రీను, మామిడిశెట్టి కోటి, చింతనిప్పుల బిక్షపతి తదితర నాయకులు పాల్గొన్నారు.



అంతర్గత రోడ్డు మరమ్మతులు

వచ్చే నెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరుగు మేడారం మహా జాతరకు తాడ్వాయి నుండి ఎంట్రీ మేడారం నుంచి ఊరిలో నుండి ఊరటం స్తూపం వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డును రెండు రోజుల నుండి ముమ్మరంగా పనులు నిర్వహిస్తున్నారు. ఆర్‌అండ్‌బి అధికారులు గుత్తేదారు దగ్గర ఉండి పనులు నాణ్యతగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుని నిర్మిస్తున్నారు. గ్రామంలో ప్రధాన రహదారి కావడం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ బస్టాండ్‌లో దిగి కాలినడకన జంపన్న వాగు వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించి గద్దెల వద్దకు చేరుకొని సాఫీగా దర్శనాలు చేయించుకునే విధంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చి వనదేవతలను దర్శించుకుని వారి వారి మొక్కులు చెల్లించుకుని వెళ్లాలని కోరారు.

ప్రొటెక్షన్ ఇవ్వాలి : పూజారి పెనక ప్రభాకర్



నవతెలంగాణ-తాడ్వాయి

వచ్చే నెల ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరుగు మేడారం మహా జాతరకు పూనుగుండ్ల నుండి తీసుకువచ్చే పగిడిద్దరాజు వనదేవతను తీసుకువచ్చే పగిడిద్దరాజు పూజారు లకు ప్రభుత్వం సరైన ప్రొటెక్షన్ ఇవ్వాలని పగిడిద్దరాజు ప్రధాన పూజారి పెనక ప్రభాకర్ అన్నారు. ఆదివారం నవతెలంగాణతో ఆయన మాట్లా దారు. మేడారం మహా జాతరకు సుమారు 50 కిలోమీటర్ల దూరం నుండి కాలినడకన మేడారం చేరుకోవాలని పూజారులకు సరైన ప్రొటెక్షన్ కల్పించాలన్నారు. పూనుగొండ్ల నుండి లక్ష్మీపురం వరకు దట్టమైన అడవి మార్గం నుండి పాదరక్షలు వేసుకోకుండా పూజారులు కాలినడకన చేరుకోవాలని అన్నారు. కాలి నడకైనా రహదారి సరిగా లేదని, మొత్తం ముండ్ల పొదలే దారి పొడవునా ఉంటాయన్నారు. కాలినడక దారి పొడవునా ముండ్ల పొదలను తొలగించి మార్గం చేయాలని తెలిపారు. ఆదివాసి తెగకు సంబంధించిన రక్షకబటులతో పోలీస్ భద్రత ఏర్పాట్లు కూడా కల్పించాలన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ

నవతెలంగాణ -తాడ్వాయి

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి కావాలని మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. ఆదివారం మేడారంలో వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఆయన ప్రత్యేక మొక్కులు చెల్లించారు. 10 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వ పాలనలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంటే దేశ అభివృద్ధి సాధ్యం కాదని



తెలిపారు. ఆయనవెంట బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- నలుగురుకి గాయాలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం అంబేద్కర్ సెంటర్‌లో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మతిచెందగా మరో ఐదుగురుకి గాయాలయ్యాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సంగంపల్లికి చెందిన ఉప్పాల మల్లయ్య (60),జెట్టి పుల్లమ్మ (65), పుప్పాల రాజ్యలక్ష్మి (22), ఆది సుగుణమ్మ(60), ఆది రమ(42) గుర్రేవులలోని తమ బంధువుల ఇంటిలో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగివస్తున్నారు. ఈ క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు మండలంలోని కమలాపురం క్రాస్ రోడ్డు వద్ద మంగపేట వైపు నుండి వస్తున్న డీసీఎం వ్యాన్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఉప్పాల మల్లయ్య అక్కడికక్కడే మతిచెందగా మిగతా నలుగురుకి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారిని 108 వాహనంలో ఏటూరునాగారంలోని సామాజిక ఆస్పత్రికి తరలించినట్టు స్థానికులు తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు.. ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-గణపురం

బైక్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గాంధీనగర్ గ్రామానికి చెందిన కొడరి మల్లయ్య ద్విచక్ర వాహనంపై గణపురం నుంచి గాంధీనగర్‌కు వెళ్తున్నాడు. బస్టాండ్ సమీపంలోని జంక్షన్ వద్ద కారు బైక్‌ను ఢీకొట్టింది. దీంతో మల్లయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వరంగల్ ఆస్పత్రికి తరలించారు.



ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ కాళేశ్వరం జోనల్ కమిటీ నియామకం.. అధ్యక్షుడిగా కుమార్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ(రిజిస్ట్రేషన్-542) కాళేశ్వరం జోనల్‌లో ఉన్న భూపాలపల్లి, మంచిర్యాల, పెద్దపల్లి, ఆసిఫాబాద్, కొంరంభీం తదితర ఐదు జిల్లాల యువశక్తి అధ్యక్షుడిగా తాడిచెర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా బండి సుధాకర్‌ను ఏకగ్రీవంగా నియమించినట్టుఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి ఆదేశాల మేరకు ఈ కమిటీని ప్రకటించినట్లు తెలిపారు. ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా కాళేశ్వరం జోనల్ నుంచి ఉత్తమ మహిళ ఉద్యోగులను పారదర్శకంగా ఎంపిక చేసిన కృషిని గమనించి తాము ఈ పదవులు అప్పజెప్పినట్టు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి,రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్‌కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. సొసైటీకి మంచి పేరు తీసుకవస్తామని కుమార్ యాదవ్, సుధాకర్ అన్నారు.

10న రేషన్ డీలర్ల సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఈ నెల 10 న మండల రేషన్ డీలర్ల సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గడ్డం రాధాకష్ణ, ఏడుకొండల రాజేంద్రప్రసాద్ లు తెలిపారు.ఇట్టి ఎన్నికల్లో మండల అధ్యక్షప్రధాన కార్యదర్శిని ఎన్నుకోనున్నట్లు మండలంలోని అన్ని గ్రామాల్లో 28 మంది రేషన్ డీలర్లు అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి

ఎస్సై మచ్చ సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని ఎస్సై మచ్చ సామామూర్తి తెలిపారు. మండలంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో సైబర్ నేరగాళ్ల మీకు పథకాలు మంజూరు చేస్తామని చెప్పి మొబైల్ ఓటిపి అడిగి డబ్బులు మాయం చేస్తారన్నారు. ఏదైనా సమస్య ఉంటే 1930 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు.

సంస్కృతీ సాంప్రదాయాలు కాపాడుకోవాలి

- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలో ఓ పత్రిక, కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ముత్యాల ముగ్గుల పోటీలు ఆదివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మంత్రి డాక్టర్ దనసరి సీతక్క హాజరై మాట్లాడారు. మన పూర్వీకులు నేర్పిన సంస్కృతీ సాంప్రదాయాలను మహిళలు ఎప్పటికీ విస్మరించొద్దని అన్నారు. యువతులు, మహిళలు ముగ్గులు వేస్తుంటే ఇప్పుడే ములుగులో సంక్రాంతి వచ్చినట్లు అనిపిస్తుందని అన్నారు. ఈ పండగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్య శిబిరం... పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాలపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి నియోజవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే జిఎస్ఆర్‌ను ఫౌండేషన్ సభ్యులు ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో డాక్టర్ పూదరి దత్తగౌడ్, కంటి పరీక్షలు నిర్వహించారని తెలిపారు. సుమారు 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 21వ తేదీన కరీంనగర్ లోని కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. త్వరలో భూపాలపల్లి జిల్లాలోని మండలాలలో ఉచిత కంటి శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన

గణపురం : మండల కేంద్రంలో మృతిచెందిన పలువురి బాధిత కుటుంబాలను ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు కోలా జనార్ధన్ అనారోగ్యంతో మృతిచెందగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు ఇదే గ్రామానికి చెందిన రబ్బాని కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం మాజీ సర్పంచ్ దేవేందర్ తండ్రి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. వారి వెంట ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర వైస్ చైర్మన్ దూడపాక శంకర్ గణపురం మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చోటే మియా, జిల్లా నాయకులు బోనాల రాజమౌళి, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణగౌడ్, గుజ్జ గంగాధర్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ, యూత్ మండల నాయకుల పోశాల మహేష్‌గౌడ్, సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య, మామిడి నరసింహ స్వామి, యువ నాయకులు బొడిగ శివ రక్షిత్, మాదాసు వరుణ్, సమీర్ తదితరులు ఉన్నారు.

చిత్రకళాకారులకు ప్రభుత్వం అండగా ఉండాలి

- ఆర్టిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దొడ్ల శ్రీనివాస్

నవతెలంగాణ-రేగొండ

కళా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందించి చిత్ర కళాకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దొడ్ల శ్రీనివాస్ కోరారు. ఆదివారం రేగొండ మండలంలోని కొడవటంచ దేవాలయంలో జిల్లా ఆర్టిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దొడ్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ చిత్ర కళాకారుల సమస్యలపై అవగాహన కలిగిన సీఎం రేవంత్ రెడ్డి ఆర్టిస్టుల సమస్యలపై అభివద్ధి, సంక్షేమం, వద్ధ ఆర్టిస్టులకు పెన్షన్ అందించాలని కోరారు. ప్రభుత్వానికి సంబంధించిన పెయింటింగ్ పనులు కాంట్రాక్టర్లు కాకుండా ఆర్టిస్టులకు నేరుగా అందించి ఉపాధి కల్పించాలని వేడుకున్నారు. చిత్ర కళాకారులకు ఆరోగ్యశ్రీని వర్తింపజేయలని పింఛను కల్పించాలని తెలిపారు. ఆర్టిస్ట్ నుంచి సీఎంగా ఎదిగిన రేవంత్ రెడ్డికి జయశంకర్ జిల్లా తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలంగాణ చిత్ర కళాకారుల అసోసియేషన్ రాష్ట్ర కమిటీకీ ప్రతి ఆర్టిస్టు తోడుబాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రియేటివ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తీరుణహరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేణిగుంట్ల చందర్, కోశాధికారి మోలుగురి రాజు, ఉపాధ్యక్షులు చందు, కమిటీ సభ్యులు ఓంకార్, తిరుమలేష్, రామ్‌మోహన్ చారి, కాటారం రాజు, బాలు, కుమార్, ప్రవీణ్, రమేష్, శ్రీనివాస్, శంకర్, మల్లి, నరేష్, మణి, తిరుపతి, అశోక్, చిన్ని, రవి, సుమన్, రామచందర్, ఆంజనేయులు, లక్ష్మణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీఐ క్యాలెండర్-2024 ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు



అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ వంతు కషి చేయాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకొని ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలన్నారు.అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని,ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారితనం ఉండాలన్నారు,ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మన్,కార్యదర్శి బండి సుధాకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆన్లైన్ సెంటర్లను అదనపు కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో ప్రజా పాలన కింద వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్న కేంద్రాలను ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో రవీంద్రనాథ్ ఎంపీ ఓ ప్రసాద్ సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి దరఖాస్తు ఆన్లైన్ చేయాలని డేటా ఆపరేటర్లను ఆదేశించారు.



మేదరి కుల సంఘ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం మేదరి (మహేంద్ర) సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళా సంఘం నాయకురాలు బూర పద్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేశ్, ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంఘం ఆధ్వర్యంలో గతంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, బతుకమ్మ సంబరాలు, ప్రస్తుతం ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందని అన్నారు. పోటీలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళా కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు చింతరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి చేర్ల రమేష్, భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి మసన సంపత్, గణపురం మండల అధ్యక్షులు చందా ప్రసాద్, నాయకులు రాజేందర్, ఏకుల రాజయ్య, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, భూపాలపల్లి మండల మహిళా అధ్యక్షురాలు మసన జయ, ప్రధాన కార్యదర్శి వలిపి రెడ్డి అరుణ, కోశాధికారి పిల్లి ధనలక్ష్మి సభ్యులు పెద్ది సుమలత, చింత హేమలత, చేర్ల మల్లేశ్వరి చేర్ల మల్లేశ్వరి పాల్గొన్నారు.

కోలా జనార్ధన్ జ్ఞాపకార్థం డప్పుల బహూకరణ

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు గణపురం మాజీ సర్పంచ్ కోలా జనార్ధన్ పటేల్ జ్ఞాపకార్థం ఆయన కోడలు చాగర్ల శ్రీలత, అశోక్ పటేల్ లు హరిజన కాలనీకి చెందిన డప్పు కళాకారుల బందానికి 12 డప్పులను ఆదివారం బహూకరించారు. ఈకార్యక్రమంలో కోలా చిరంజీవిపటేల్,జంగిలి శ్రీనివాస్ పటేల్, కొవ్వూరు శ్రీనివాస్ పటేల్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్. తడక శ్రీధర్ గౌడ్,మాజీ సర్పంచ్, కట్ల శంకర్, ముప్పిడి శంకర్, తదితరులు పాల్గున్నారు.

ప్రభుత్వాన్ని విమర్శిస్తే చర్యలు తీసుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ -మహాముత్తారం



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు రూబిన్‌నాయక్, రమణాకర్ అన్నారు. ఆదివారం మహాముత్తారం పోలిస్‌స్టేషన్‌లో ఏఎస్ఐకి వినతి పత్రం అందజేసి వారు మాట్లాడారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్.. ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి తొమ్మిదిన్నర సంవత్స రాలు పరిపాలించి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక మోసం చేసిందని అన్నారు. దళిత ముఖ్యమంత్రి, దళిత గిరిజన కుటుంబాలకు మూడు ఎకరాల భూమి పంపిణీ, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితరవి నెరవే ర్చకుండా తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు.